అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# కరటక దమనకులు

-కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు

నంబర్ డైల్ చేశాడు రౌడీ రాంబాంబు.

అవతలి వ్యక్తి ఫోన్ ఎత్తాడు.

"హ్హా హ్హా హ్హా... అ హ్హా హ్హా"... వికటంగా నవ్వాడు రాంబాంబు.

"ఇ హ్హి హ్హీ... ఇ హ్హి హ్హీ" అవతల వ్యక్తి కూడా నవ్వాడు. అయితే గుర్రం సకిలించి నట్టుంది.

"అదేమిటి? నువ్వూ నవ్వుతున్నావు?" అడిగాడు రాంబాంబు.

"ఏం నవ్వ కూడదా?"

"నేను రౌడీని. ముందు నవ్వందే రౌడీకి నోట మాటరాదు."

"నేను నాయకుణ్ణి. నాయకుడు కూడా నవ్వు పులు ముకోందే మాట్లాడడు."

"అయితే నువ్వు ఏడ్చే వార్త చెబుతాను కాచుకో."

"అది నీతరం కాదు. నాయకుడు ఏడుపు నటిస్తాడు కానీ నిజంగా ఏడ్వడు. పైగా నేను ఆ మధ్య పార్టీ మీటింగ్‌కని కాశీ వెళ్ళినప్పుడు అందరితోపాటు నేనూ ఏడుపుకు తిలోదకాలు ఇచ్చాను."

"కానీ నేను ఇప్పుడు చెప్పే వార్త వింటే వెక్కి వెక్కి ఏడుస్తావ్. కుళ్ళి కుళ్ళి చస్తావ్."

"అది నీ తరం కాదు."

"అలానా? అయితే చెవులు రిక్కించి విను. నీ కూతుర్నినేను కిడ్నాప్ చేశాను. నీ అపరంజి బొమ్మ ఇప్పుడు నా చేతుల్లో ఉంది."

ఆ మాట విని వినాయకరావు పగలబడి నవ్వాడు. నేలమీద దొర్లి దొర్లి నవ్వాడు. "అదేమిటి? అలా నవ్వు తున్నావ్? నీకు నిజంగా బాధగా లేదా?"

"ఇంతటి దానికీ బాధెందుకు? నువ్వు ఏడిపిస్తాన్నని అంటే ఏదైనా నా కుర్చీకి ఎసరు పెట్టే వార్తయి ఉంటుందని అనుకున్నా. కూతుర్ని కిడ్నాప్ చేశాననే శుభవార్త చెపితే ఏడుపెందుకయ్యా?"

"అవున్లే మీ నాయకులకు పెళ్ళాం, పిల్లలు కంటే సీటే ముఖ్యంలే. అయినా నువ్వింకా బడా నాయకుడివి కాదు కాబట్టి ఇంకా కూతురంటే ప్రేమ నిజంగా చచ్చి ఉండదు. నీ కూతురు దక్కాలంటే తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది పైసలు పట్టుకుని నేను చెప్పిన చోటుకురా."

"అదేమిటి? లక్షకు ఒక్క పైసా తగ్గించావ్? రిబేటా?"

"ఇది వ్యాపార రహస్యం. చెప్పను."

"ఆల్ రైట్. లక్ష అనుకో" అన్నాడు వినాయకరావు.

"అయితే పట్టు కొస్తావా?"

"రాను."

"ఏం? ఎందుకని?"

"అది నా కూతురు కాదు"

"వ్వాట్; కూతురు కాదా? అంటే చిన్నిల్లుకు పుట్టిందా?"

"లేదు. లీగల్ కూతురే."

"మరింకేం? సొమ్ము పట్టుకురా?"

"రానని చెప్పానుగా. నా కూతుర్ని నువ్వేఉంచేసుకో."

"ఉంచేసుకోవాలా?"

"అవును. అది నా కూతురు కాదు. బ్రహ్మ రాక్షసి. అది పుట్టగానే 'మదర్' అన్లేదు 'మందు' అంది. 'డాడీ' అన్లేదు 'డ్రింక్' అంది. 'బడి అన్లేదు 'బాంబు' అంది.

"అయితే నీ కూతురే!"

"అంతే కాదు. అది చిన్నప్పుడు పలకా బలపం పట్టుకోలేదు, చైను, రాడ్ పట్టుకుంది. 'ఓ నమః శ్శివాయః' అన్లేదు 'ఓం వినాశాయనమః' అంది. పదహారవ ఏట నుంచి దానికి అన్నీ రౌడీ కలలే. కలలో రౌడీ వచ్చి కలవర పెట్టేవాడు. నువ్వు ఇప్పుడు అకు రౌడీవే. దానిని చేసుకుంటే రాటు రౌడివి అవుతావు. నేను ఓ రౌడీకి మామ్మనని తెలిస్తే నాకూ పరపతి పెరుగుతుంది. ఏ మంటావ్?"

"ఏమిటి? నీ కూతుర్ని ఓ రౌడికి ఇచ్చి కట్టపెడ్తావా?"

"అంత రౌడీ ఆడదాన్ని రౌడీ తప్ప మరెవరు చేసుకుంటారు; పైగా మనం మనం ఒకటి. రౌడీకి నాయకుడు పిల్ల నివ్వకపోతే మరెవ్వడిస్తాడు?"

"ఛ...ఛ... ఇదేం కేసు?" అంటూ ఫోన్ పెట్టేశాడు.

"ఒరేయ్! దాన్ని వదిలి పెట్టేయండ్రా. కళ్ళకు గంతలు కట్టి ఎక్కట్నుంచి తెచ్చారో అక్కడే వదిలేయండి..." ఆజ్ఞాపించాడు రాంబాంబు.

ఒక బుర్ర మీసాలు మరో గుండు ముందుకొచ్చారు.

"ముందు కొచ్చారంటే మర్యాద దక్కదు. ఖబడ్దార్! నేను ఇప్పుడు మీ బాస్ భార్యను. రేపు మీ నాయకుడుపోతే మీ బాస్‌ను. ఒంటిమీద చెయ్యి వేశారో మర్డర్ అయి పోతారు జాగ్రత్త." అరిచింది వినాయకుని కూతురు వజ్రం.

ఆమె మాటలు వజ్రాయుధమంత పదునుగా ఉన్నాయి. అనుచరులు భయపడి పోయారు.

"ఏమిటీ వెదవ్వేషాలు. ఇక్కణ్ణుంచి వెళ్ళిపో" అరిచాడు రాంబాంబు.

"అబ్బా! అంత తేలిగ్గా వెళ్ళిపోతాననుకున్నారా."

"ఏం ఎందుకని వెళ్ళవ్"

"నన్ను కిడ్నాప్ చేశారుగా! మీరే నా భర్త. రాక్షస వివాహం చేసుకుందాం."

"అంటే."

"ఏముంది? మీరు నన్ను బలవంతంగా ఎత్తు కొచ్చారు. ఆ చేత్తోనే మెళ్ళో తాళి కట్టేయండి. ఎత్తుకొచ్చిన వాడు పెళ్ళి చేసుకోవడమే రాక్షస వివాహమంటే" అంటూ వినాయకుని కూతురు వలవలా ఏడ్చింది. రాగాలు తీసింది. నేల మీద పడి దొర్లింది. మళ్ళీ లేచి "బావా బావా" అంటూ రెండు చేతులూ దండలా చేసి అతని మెడపట్టుకుని గుంజింది. రాంబాంబుకి ఏం చేయాలో పాలు పోలేదు.

"చూస్తారేంరా, తీసుకుపొండి" అనుచరులను కసిరాడు.

"మీ సంసారం గొడవల్లో మేము తల పెట్టం బాస్! ఆవిడ అన్నంత పని చేస్తుందేమో."

"అంటేనేను నిజంగానే చచ్చిపోతానా! ఇది మీకు బాస్ అవుతుందా?"

"ఏం చెబుతాం బాస్? ఈ రోజుల్లో రౌడీలకు పోలీసుల బెడద లేదు కానీ రాజకీయ నాయకులతో గొడవ. అందుకే మా మాటవిని ఈవిణ్ణి పెళ్ళి చేసేసుకోండి. పోలీసులతో పెట్టుకుంటే వీపు పగుల్తుందేమో కానీ నాయకులతో పెట్టుకుంటే మర్డరే అయిపోతారు."

ఒక పక్క నాయకుడు, మరో పక్క అనుచరులు హితవు చెప్పేసరికి రాంబాంబు మెత్తపడ్డాడు. అప్పటికే రెడీగా తెచ్చుకున్న మంగళసూత్రం రాంబాంబు కిచ్చింది వజ్రం.




దొంగా, పోలీసుల్లా రాంబాబు వజ్రం ఏకమయ్యారు.

రౌడీ అల్లుడుకు మామ అయ్యాడని తెలియగానే రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలూ, మంత్రులూ కార్లలో, వచ్చి వినాయకరావును అభినందించారు.

స్వయంగా వెళ్ళినా అప్పాయింట్‌మెంట్ ఇవ్వని హైలెవెల్ వాళ్ళు కూడా ట్రంకాల్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

నగరంలో ఉన్న వ్యాపారస్థులు, స్వచ్ఛంధ సేవా సంస్థలు నిలువెత్తు దండలతో ఆయన్ని సత్కరించారు.

ఆరణ్యరోదన సాహితీ సదస్సువారు ఆశు పద్యాలు అల్లి ఆయనకు వినిపించారు.

మామకి జరుగుతోన్న ఈ ఘన సన్మానం చూసి రౌడీ అల్లుడు మూర్ఛపోయాడు.

"ఇదేమిటి? పెళ్ళి మనకైతే దండలు మీ నాన్నకు వేస్తున్నారు?

"రౌడీలకు ఎమ్మెల్యే సీటు ఇస్తే పార్టీకి పరపతి పోతుందని ఈ మధ్య రాజకీయనాయకులు భయపడుతున్నారు. అందుకని మీకు మామైనందుకు మా నాయనకు మంత్రి పదవి ఖాయం. ఒకవేళ అది కుదరకపోయినా నాకు మాత్రం ఎమ్మెల్యే సీటు ఇస్తారు."


"అదెలా?"

"బ్రతికి ఉండగా రౌడీని గౌరవించని ప్రజలు పోయిం తర్వాత ఆకాశానికి కెత్తుతారు. మహా నాయకుడంటూ ఘనంగా నివాళులర్పిస్తారు. ఇదంతా ఒక స్టంటు. ప్రజలకు, నాయకులకు రౌడీలు కావాలి. అలాని ఎవ్వరూ పైకి చెప్పరు."

"ఇంతకీ నువ్వు చెప్పేదేమిటి?"

"మనకు పెళ్ళైంది కదా! ఇహ మీరు పోయినా ఫర్వాలేదు. ఏ రౌడీ మామూలు చావు చావడు. మర్డరవుతారు తప్పితే. మీరు మర్డరైయ్యారని తెలియగానే మా

# నిజమైన పాత్ర



దర్శకుడు జె.పి. దత్తా నిర్మిస్తోన్న 'బోర్డర్'లో వినోద్‌ఖన్నా కొడుకు అక్షయ్‌ఖన్నా హీరోగా నటిస్తున్నాడు. దత్తా సోదరుడు సైన్యంలో ఉంటూ మరణించాట్ట. తన తోడబుట్టినవాడి ఇన్‌స్పిరేషన్‌తో రూపొందించిన పాత్రను అక్షయ్‌ఖన్నా చేత చేయిస్తున్నాట్ట దత్తా. ఆ లెక్కన సినిమా చాలా పవర్‌ఫుల్‌గా రూపొందవచ్చని సినీజనాల్లో చర్చలు. ఇలాంటి అవకాశం మొదట్లోనే రావడం అక్షయ్ అదృష్టమే. అయితే 'బోర్డర్' ప్రేక్షకుల ముందుకొచ్చాక గానీ ఏ సంగతీ చెప్పలేం.

-మౌర్య

నాన్న మీ మరణ వార్తను భుజాన వేసుకుంటాడు. శవాన్ని ఊరేగించి ప్రజల సానుభూతి సంపాయిస్తాడు. సంతాప సభలు పెట్టి చందాలు వసూలు చేసుకుంటాడు. ఆ డబ్బుతో నాకు పార్టీ టిక్కెట్టు కొంటాడు. రౌడీ మొగుణ్ణి పోగొట్టుకున్నందుకు నాకు సానుభూతి ఓట్లు పడతాయి. నేను ఎమ్మెల్యేని అవుతాను. వాటం కుదిరితే సాంఘిక సంక్షేమ మంత్రిణి అయి సమాజానికి మరింత సేవచేయ గలుగుతాను."

"ఇదంతా ఏదో కుట్రలా ఉంది."

"ఇందులో కుట్ర ఏముంది?"

"మీరు రౌడీగా సంపాయించలేని పేరు ప్రతిష్ఠలు మర్డరై సంపాయించవచ్చు. నా మాట విని త్వరగా మర్డరైపోండి. చరిత్రలో నిల్చిపోతారు."

"ఇదెక్కడ గొడవ."

"ఏం? నేను అందరి ఆడవాళ్ళలా నగలడుగుతున్నానా? నాణేలు అడుగుతున్నానా? ఏదో నా పూర్వ జన్మ సుకృతం కొద్దీ రౌడీకి భార్యను కాగలిగాను. అదే నాకు పదివేలు. మీరు నాకు ఏమీ ఇవ్వక్కర్లేదు. మర్డరవ్వండి చాలు. ఆ తర్వాత అన్నీ వాటంతట అవే వస్తాయి."

"దేశంలో ఏ ఆడదయినా పసుపు కుంకుమలతో పదికాలాలపాటు పచ్చగా ఉండాలని కోరుకుంటుంది. కానీ పెళ్ళైన మర్నాడే మొగుడు మర్డరవ్వాలను కుంటుందా? అంతా నా ఖర్మ."

"మీ ఖర్మేమి కాదు నా ఖర్మ. ఏదో నూలు తాడే కదా కట్టారు. సైకిలు చైను కాదు కదా. పుటుక్కున తెగుతుందని మహా సంబర పడ్డాను. నా కల కల్ల అయిపోయింది." అంటూ వజ్రం కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

"వజ్రం, నువ్వు మరీ ఇంత బెంబేలెత్తమాకు. నీకు మంచి రోజులు వస్తాయిగా."

"హమ్మయ్య. ఎంత చల్లని మాట మీ నోట విన్నాను. అయితే అన్ని ఏర్పాట్లూ చేయించమంటారా?"

"దేనికి."

"మళ్ళీ దేనికేమిటండి? మీ మర్డరుకి. ఇవ్వాళే మా నాన్నకు చెప్పి ఆ ఏర్పాట్లూ చేయిస్తాను. ఆయన మినిష్టరు కాదు కాబట్టి కాస్తంత కష్టమే అనుకోండి. కాని కూతురు భవిష్యత్తు కోసం తప్పదు మరి."

"అంటే ఏమిటి మీ ఉద్దేశ్యం?"

"ఏ ముందండి. మా నాన్నకు ఒకళ్ళిద్దరు గిట్టని వాళ్ళున్నారు. మా నాన్న మీద ఏవేవో చాడీలు హైకమాండ్ కు చెప్పి ఎమ్మెల్యేసీటు రాకుండా చూస్తున్నారు. ఇప్పుడు వాళ్ళకు స్పాట్ పెడ్తే పీడా విరగడవుతుంది."

"అంటే, ఈ స్పాట్ ద్వారా మీ నాన్నకు సొంత పార్టీలో ఉన్న శత్రువులు హతమవ్వాలి. అప్పుడు ఆయనకు పలుకుబడి పెరిగి పదవి రావాలి. స్పాట్‌తప్పి బెడిసి కొడితే నేను పోవాలి. అప్పుడు నీకు పదవి రావాలి. నిజంగా తండ్రీ కూతుళ్ళిద్దరూ మాస్టరు ప్లాను వేశారు. ఎంత నాటకం?"

"నాటకం ఏముందండి ఇందులో? ఇవన్నీ మీ మంచికే. మీరు చకచకా మర్డర్లు చేయగలిగారనుకోండి, మీకు పాపులారిటీ పెరుగుతుంది. ఎవరెన్ని మర్డర్లు చేయగలిగితే వాళ్ళంత గొప్పవాళ్ళవుతారు. రబ్బరు పామంటే ఎవరూ లెక్కచేయరుకానీ విషమున్న పామంటే దండాలు పెడతారు. పాలుకూడా పోస్తారు. అందుకే మీ తడాకా చూపించి త్వరత్వరగా కానిచ్చేయండి. మా నాన్న కిప్పుడే ఫోన్ చేస్తాను" అంటూ వజ్రం రౌడీ భర్తను ఊదరగొట్టింది.

తండ్రీ కూతుళ్ళిద్దరూ ఎంత ఎత్తు వేశారు! ఒకే దెబ్బకు రెండు పిట్టలను కొట్టాలనుకున్నారు. కథనో మలుపు తిప్పి ఒక ఊపు ఊపుతాను. కాచుకోండి అనుకున్నాడు రౌడీ రాంబాబు.

"హలో... నేను డాడీ! వజ్రాన్ని. మీ అల్లుడుగారు ఒప్పుకున్నారు. ఏర్పాట్లు చెయ్యండి."

"సామూహిక హత్యంత చల్లని వార్త చెప్పావమ్మా. ఈ రోజు ఉదయం లేస్తూనే ఓ మాంఛి యాక్సిడెంటు చూశాను. అంత రక్తం చూసిం తర్వాత ఏం శుభం జరగబోతుందా అని ఆలోచిస్తున్నాను. ఇదన్నమాట. సరే మంచిది. ఆ ఏర్పాట్లోనే ఉన్నాను. ఈ లోగా మీ ఆయన్ని సిద్ధం చెయ్. అసలే కొత్త."

"వజ్రం ఆ ఫోను ఇలా ఇవ్వు నేను మాట్లాడాలి." అన్నాడు రాంబాబు.

"హలో! మామగారూ!"

"హ్హా హ్హా హ్హా అంటూ పలకరించే రౌడీ అల్లుడుగారు హలో అంటున్నారేమిటి?"

"నాయకుణ్ణి అవుదామను కుంటున్నా! మనం, మనం ఒకటే కదా! అందుకే హలో అంటున్నాను."

"ఆ? ఎంత ఘోర కలి. రౌడీ నాయకుడవటమా" ఉలిక్కి పడ్డాడు వినాయకరావు.

"అవును మామగారూ! ఎంత కాలం రౌడీగా ఉన్నా నాయకులకు ఉపయోగపడటం తప్పితే పైకి ఎదగలేను. నాయకుడు కూతుర్ని పెళ్ళి చేసుకుని ఆ లిస్టులో చేరిపోదామనుకున్నాను. అందుకే మీ అమ్మాయిని కిడ్నాప్ చేశాను. పెళ్ళి చేయమని అడిగితే రౌడీ వాడికి పిల్లనిస్తావా అని మీరు ఎదురు తిరుగుతారని ఆ ముక్క మీ చేతే అనిపించాను. ఎంతైనా మగాడిని కదా! ఆడపిల్లనివ్వమని అడగ్గలనా?"

"అమ్మ అల్లుడూ! రౌడీనైనా నాయకులకుండాల్సిన తెలివి తేటలున్నాయి."

"అందుకే నాయకుణ్ణి అయిపోదామనుకుంటున్నా."

"మరైతే నా సంగతేం గాను? రౌడీ అల్లుడు ఉన్నాడు కదాని కొండంత ఆశతో హిట్ లిస్ట్ ప్రిపేర్ చేశాను."

"లిస్ట్ లిస్టే. దానికే భంగం కల్గదు. నేను చూసుకుంటాగా."

"అయితే మా పార్టీలో చేరిపో. నేను రౌడీని కాక పోవటం వల్లే నాయకుడికి ఉండాల్సిన లక్షణాలున్నా పదవి దక్కటం లేదు. నీ కయితే తప్పకుండా ఇస్తారు. మా అమ్మాయి ఎమ్మెల్యేకాక పోయినా ఎమ్మెల్యే భార్య అనిపించుకుంటుంది. ఎమ్మెల్యే మామనయితే నాకూ పైరవీలు చేయటం సులువుగా ఉంటుంది. ఈ రోజే పార్టీ హై కమాండ్‌తో మాట్లాడి సభ్యత్వం ఇప్పిస్తా. పార్టీలో రౌడీలు తక్కువయి అసలే మహా ఇబ్బందులు పడుతున్నారు."

"తొందర పడకండి మామగారూ! మీ నాయకులు మా రౌడీలను వాడుకుంటారుగానీ అంత తేలిగ్గా పదవులు ఇవ్వరు. ప్రజల్లో పలుకుబడి పోతుందని మీ భయం."

"అయితే ఇప్పుడు ఏం చేద్దామంటావు?"

"మీ పార్టీలో అంతః కలహాలున్నాయి కదా?"

"అంతః కలహాలు లేకపోతే అది పార్టీ అనిపించుకోదు. మేము అసమ్మతి వాదులమని వాదువేసి నాకు పదవి రాకుండా చేశారు."

"అందుకే నేను మీ పార్టీలో చేరను. మామ అసమ్మతి వాదయితే అల్లుడికి పదవులు ఇస్తారా?"

"మరయితే ఏం చేసేట్టు?"

"ప్రతిపక్షంలో చేరి పోతాను."

"దాని వల్ల మనకేం లాభం?"

"ఉంది. నేను ప్రతి పక్షంలో ఉండి మీ పార్టీలో మీకు శత్రువులుగా ఉన్న వారందర్నీ మట్టు పెడ్తాను. అప్పుడు మీకు శత్రు వినాశనం. నాకు ఉన్న పార్టీలో పలుకుబడి పెరుగుతుంది. కాలం కలిసి వస్తే ఇద్దరం పదవులు దండుకోవచ్చు."

"అద్భుతం అల్లుడు. ఏదో నువ్వు ఆకురౌడీవి అనుకున్నాను గానీ ఇంత అమోఘమైన రాజకీయ చతురుడవను కోలేదు." అంటూ వినాయకరావు తెగ సంబరపడిపోయాడు.

రౌడీ రాంబాబు ప్రతిపక్షంలో సభ్యత్వం సంపా యించాడు. అంచలంచలుగా పైకి ఎదుగుతున్నాడు. కానీ మామకు మాత్రం ఎంత మాత్రం ఉపయోగపడటం లేదు. ఎంతకూ అల్లుడు అటు చావక ఇటు తన శత్రువులకు 'స్పాట్' పెట్టకపోయే సరికి వినాయకరావుకి చిర్రెత్తుకొచ్చింది.

"అదేంటి అల్లుడూ ఎంత కాలమైనా నా 'హిట్ లిస్ట్' సంగతి పట్టించుకోవు. ఇలా అయితే నేను ఎలా ఎదగటం?" అన్నాడు.

"మామగారూ! మీరు కంగారు పడకండి. నేను ఇప్పుడు చిల్లర మల్లర స్పాట్స్ పెట్టే పొజిషన్‌లో లేను. పైగా స్పాట్లు పెట్టిన కొద్దీ శత్రువుల సంఖ్య పెరుగు తుంది తప్పితే తరగదు. అందువల్ల నా మాటవిని మీరే ఏదైనా పార్టీ పెట్టండి. నేను ప్రతి పక్షంలో ఉండి రాజకీ య అనుభవం గడించాను కాబట్టి నేను వెనకుండి చక్రం నడిపిస్తాను. అప్పుడు మీ శత్రువులే మీకు మిత్రువులవు తారు. రాజకీయాల్లో ఎవ్వరూ శాశ్వతశత్రువులు కారు" అంటూ మామను బుజ్జగించాడు రాంబాబు.

అల్లుని ఆలోచన భేషుగ్గా ఉందని చెప్పి మామ 'తెగులు ప్రజాస్వామ్య పార్టీ' పెట్టాడు. తె. ప్ర. పార్టీ అయితే పెట్టాడు కాని జనంలో ప్రచారం కావద్దూ. అందుకు ఏం చెయ్యాలని అల్లుణ్ణి సలహా అడిగాడు.

"ఏముంది మామగారు పాత పార్టీ అంటే ప్రజలకు రోత పుట్టింది. అందుచేత ఏ కొత్తపార్టీ పెట్టినా ఇదైనా ఉద్ధరిస్తుందేమోనని ప్రజలు ఓట్లు వేస్తారు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఒక్కటే."

"ఏమిటది?"

"రెండు మాంచి కంచర గాడిదలను కిడ్నాప్ చెయ్యండి."

"ఏ పదవి లేకుండా ఇప్పుడు మనం కంచర గాడిద ల్లానే తిరుగుతున్నాంగా!"

"జోకు వెయ్యటం ఆపి చెప్పింది శ్రద్ధగా వినండి. త్రేతా యుగంనాటి రథాన్ని ఏ మ్యూజియంలో నుంచైనా తెలివిగా తస్కరించండి. ఆ రథానికి ఈ కంచర గాడిద లను కట్టండి. దానికి తె.ప్ర. రథం అని పేరుపెట్టండి.'

"కంచర గాడిదలు రథం లాగటం ఏమిటి? నీ కేమైనా పిచ్చి పట్టిందా?"

"పిచ్చి నాకు కాదు. రేపు మీ రథం చూస్తే ప్రజలకు పడుతుంది. ప్రజలకు ఏదో రకంగా థ్రిల్ కావాలి. దండాలు పెట్టి ఓట్లు దండుకునే రోజులు పోయాయి. ప్రజల్ని నమ్మించో, కవ్వించో ఓట్లు అడగాలి. ఆ తె. ప్ర. రథాన్ని ఊరూరా తిప్పండి. ఆ రథం మీ దుండే మీరు స్పీచ్‌లు ఇవ్వండి. దాని మీదే స్నానం చెయ్యండి. భరత నాట్యం చెయ్యండి. మీ వేషధారణలు చూసి ప్రజలకు వెర్రెత్తి పోతుంది. ఎవరికి ఓట్లు వేసినా మనకు ఒరిగేదేముందని మీలాంటి బఫూన్లకే వేస్తారు. మీరు కడుపు నిండా అన్నం పెట్టకపోయినా కడుపుబ్బ నవ్విస్తారు కదా!"

"అయితే నేను బఫూన్ వేషాలు వెయ్యాలంటావు?"

"పదవి లేకుండా బఫూన్‌గా ఉండే బదులు పదవి కోసం బఫూన్ వేషం వేస్తే తప్పేముంది?"

"ఈ గాడిదలూ, ఈ రథం ఏమిటని అడిగితే ఏం చెబుదాం?"

"ఇది తెగులు ప్రజల రథం అని చెప్పండి. దీనిని ఇంతకాలం గాడిదలులాగుతున్నాయనీ ఇక నుంచి మీరు లాగుదామనుకుంటున్నారనీ స్పష్టం చెయ్యండి."

"నాకు స్పీచ్‌లిచ్చేంతటి తెలివి తేటలు లేవు అల్లుడూ!"

"నాకు తెలుసు మామగారూ! మీకు తెలివితేటలే ఉంటే రాజకీయాల్లోకి ఎందుకు వస్తారు? అందుకే వందకో ఏభైకో స్పీచ్‌లు రాసిచ్చే వాళ్ళచేత రాయించుకుని తెల్లార ఝామున లేచి బట్టీ పట్టండి." అంటూ మామను ముందుకు తోశాడు రాంబాబు.

వజ్రం మాత్రం మాటిమాటికీ మంగళసూత్రాల వంక చూసుకుంటూ ఇంకా అది పుటుక్కుమన లేదనీ, తన పెళ్ళి ముచ్చట తీరలేదనీ తెగ దిగులు పడుతోంది.


నిలుచున్నా కూర్చున్నా 'స్పాట్' ఎప్పుడండీ అంటూ గోల్డ్ స్పాట్ చప్పరించినట్లు నాలిక చప్పరిస్తూ అడుగు తోంది.

"వజ్రం! ఇప్పుడు నువ్వు రౌడీ పెళ్ళానివి కాదు. నాయకుని పెళ్ళానివి. ఇలాంటి చిన్న చిన్న కోరికలు పెట్టుకో కూడదు. నేను చాలా ఎత్తుకు ఎదిగాను. ఇంకా ఎదుగుతాను. మేధావి నాయకుల స్థాయికి ఎదగాలనే నా తాపత్రయం."

"మేధావి నాయకులంటే ఎవరు?"

"ఇవన్నీ పైకి రావటానికి స్టేజెస్. ముందు రౌడీ అవ్వాలి. ఆ తర్వాత నాయకుడవ్వాలి. ఏ మంత్రి పదవీ సంపాయించకుండా వెనుకనుండి కథ నడిపిస్తే మేధావి నాయకుడంటారు. ఇలా అంచలంచెలుగా వస్తూ ఏకంగా ప్రధానమంత్రి అయిపోవాలి కానీ ఈ ఛోటా ఛోటా పద వులు మనకొద్దు. మేధావి నాయకునిగా నేను వెనకే ఉం టాను. మీ నాన్నను మాత్రం ముందుకు నడిపిస్తాను." అన్నాడు రాంబాబు.

తె. ప్ర. రథం తయారు చేయించి ఊరూరా




జి.రామ్మోహన్, ఇ.నెం.12-15-156, మానికేశ్వర్‌నగర్, ఉస్మానియా క్యాంపస్, హైదరాబాద్-500 007.

ఊరపందిలా తిరిగాడు వినాయకరావు. బఫూన్ వేషాలు వేశాడు. ఒక రోజు పెన్సిల్ మీసం, గుండుతో ప్రత్యక్షమైతే మర్నాడు విగ్గు, పేడి మొహంతో దర్శన మిచ్చాడు.

ఇంకో రోజు ఆడవాళ్ళను ఆకర్షించేందుకు మగ డ్రస్ వేసుకుని మొహానికి ఇంతేసి కుంకుమ బొట్టు పెట్టుకున్నాడు. చెవులకు కమ్మలు అలంకరించుకున్నాడు. వాడ వాడలా ఈ వెర్రివాడి ఆగడాలు అల్లరయి జనం విరగబడి మీటింగులకు హాజరయ్యారు.

భర్తల కళ్ళు గప్పి భార్యలు రోడ్ల మీద లగెత్తుతూ దండలు పుచ్చుకుని వినాయకరావు వెంబడ పడ్డారు. అతడు వస్తున్నాడంటే చాలు రోడ్లమీద పేడ నీళ్ళు చల్లటం, ముగ్గులు వేయ్యటం, గొబ్బెమ్మలు పెట్టటం మొదలు పెట్టారు.

ఆడపడుచుల అండదండలు చూసుకుని వినాయక రావు వెర్రెత్తిపోయి తె.ప్ర. రథం మీద నిలబడి స్నానం చేస్తూ స్పీచ్‌లు ఇవ్వటం, గడ్డం గీసుకుంటూ ఉపన్యాసాలు దంచటం చూసి ఇతగాడు ప్రతి క్షణం మన క్షేమం కోసమే పాటు పడతాడని అందరూ నిజంగానే నమ్మేశారు.

మన గత వైభవాన్ని, సంస్కృతిని, వీరగాథలను పొల్లు పోకుండా వల్లె వేస్తూంటె ముక్కుమీద వేలు వేసుకుని చప్పట్లు చరచటం కూడా మర్చిపోయారు.

అనతికాలంలోనే తె.ప్ర. పార్టీలో కుప్పలు తెప్పలుగా సభ్యులు చేరిపోయారు. రథం వస్తూందంటే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎలక్షన్లో ఘనవిజయం సాధించి నాయకుడు కాస్తా పాలక నాయకుని హోదాకు ఎదిగిపోయాడు.

"అల్లుడూ! ఏమో అనుకున్నాగానీ ప్రజలనాడి నీకు బాగా తెలుసయ్యా! ఇంత తెలిసిన వాడివి నువ్వే ఎందుకు ఈ వేషం కట్టలేదు?"

"రాజకీయాల్లో ఒడుదుడుకులుంటాయి. మనం ఎన్ని మంచి పనులు చేసినా ఎక్కువకాలం ప్రజలు మనల్ని కుర్చీలో కూర్చోనివ్వరు. చిన్న చిన్న పదవులు అలంకరించి పరువు ప్రతిష్టలు పోగొట్టుకుంటే రేపు ప్రధానమంత్రి అవ్వలేం."

"ఎంత తెలివైన వాడివి అల్లుడూ!"

"అందుకే మీకు సలహా దారుడిగా ఉంటాను. నాకు ఏ పదవీ వద్దు."

"మంత్రి పదవి మనోళ్ళకుకాక పరాయి వాళ్ళకు ఇచ్చుకుంటామా?"

"మంత్రి పదవులు ఎవరికి ఇచ్చినా పరిపాలన మాత్రం మా అల్లుణ్ణి సంప్రదించి చెయ్యండని చెప్పండి చాలు. ఒక మంత్రి అవటం కంటే అనేక మంది మంత్రులను నా చుట్టూ తిప్పుకోవటమే నాకు క్షేమం."

"మరి నువ్విప్పుడు ప్రతి పక్షంలో ఉన్నావు కదా నా పార్టీలోకి దూకితే ప్రజలు ఏమనుకుంటారో?"

"ఏ పదవి లేనివాడు ఎందులో దూకితే ఏం?"

"కరెక్టే అల్లుడూ! మరి ఈ పరిపాలనా భారమంతా నా నెత్తిన పడింది. నువ్వే నన్ను రక్షించాలి. ఏదో ఎమ్మెల్యే అవుదామనుకుంటే ఏకంగా ఇంత పెద్దోణ్ణి చేశావు."

"మీరేం దిగులుపడకండి. రౌడీలు వెనుక ఉంటే ముఖ్యమంత్రేకాదు, ప్రధానమంత్రి కూడా అవ్వొచ్చు. ఇక పరిపాలన సంగతంటారా అది నాకు వదిలెయ్యండి. మీరు మాత్రం శంఖుస్థాపనలకూ, ప్రారంభోత్సవాలకూ బాగా వెళుతూండండి. నోటికి వచ్చిన వాగ్దానాలు చేస్తూం డండి."

"గోచీలేని వాడికి వాచీ లిస్తామని, అన్నం లేని వాడికి అత్తరు పూస్తామనీ, బడి లేని ఊళ్ళో గుడి కట్టిస్తామనీ వాగ్దానాలు చెయ్యండి. ప్రజలు మీరు ఏవేవో ఘన కార్యాలు చేస్తారని కలలుకంటూ ఉంటారు. ఈ లోగా ఐదేళ్ళు గడిచి పోతాయి. మళ్ళీ మరో పగటి వేషంవేసి పదవిలోకి రావచ్చు." అన్నాడు రాంబాంబు.

అల్లుడు చెప్పినట్లు మామ అక్షరాలా ఆచరించాడు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి గడుపు తీరకముందే చాలా మంది ఉద్యోగస్థులకు ఉద్వాసన చెప్పాడు.

అండగా ఉన్న ఒక్క రెక్కకత్తిరించేసరికి చాలా కుటుంబాలు దిక్కూ మొక్కూ లేకుండా పోయాయి. కిలో బియ్యం రూపాయిన్నరకు ఇస్తూ బయట రేట్లు పెంచేశాడు. పేదోళ్ళకు ఇక్కడ లాభం అక్కడ గూబల్లోకి దిగింది.

ఆడపడుచులకు బహార్ ధూములు కట్టిస్తే అవి ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌లనుకుని జనం విరగబడి చూట్టం మొదలు పెట్టారు.

ఇన్ని అవకతవక పనులు చేస్తూ ఐదు సంవత్సరాలు ఎలానో నెట్టుకొచ్చాడు. మళ్ళీ ఎలక్షన్లో నామరూపాలు లేకుండా పోయాడు.

అల్లుడు మాత్రం కాంట్రాక్టర్లతో, దళారీలతో, డాఫర్లతో బేరాలు కుదుర్చుకుని కోట్లకు పడగెత్తాడు. మంత్రి పదవి కన్నా పదింతలు సంపాయించాడు. మా ఆయన ముఖ్యమంత్రి కాకపోయినా మంత్రికంటే ఎక్కువ సంపాయించాడు. 'మంచోడే' అని వర్గంలో అతనిపట్ల పూజ్యభావం పెరిగింది.

ఎటొచ్చీ వినాయకరావే ఏడుపు మొహం పెట్టి "ఇదేంటి అల్లుడూ ఇలా ముంచేశావ్?" అన్నాడు.

"మీ జీవితాశయం పై పదవి. నా జీవితాశయం ఈ పైపదవి. అందుకే మీ పరపతే తాకట్టు పెట్టి నేను దబ్బు దండుకున్నా. అయినా ఎప్పుడూ మీరే రాజ్యమేలాలంటే ఏడుకొట్ల తెగుల్లు జనం ఏమైపోతారు?"

"ఎంత మోసం అల్లుడూ?"

"మోస మేముంది ఇందులో. ఎవరి బాగు వాళ్ళు చూసుకోవాలిగా. అన్నట్లు చెప్పటం మరిచాను. కొత్తగా 'వీర తెగులు ప్రజాస్వామ్య పార్టీ' పెట్టారు. నేను దాంట్లోకి దూకుతున్నా. రేపు అదే అధికారంలోకి రావచ్చు."

"అంటే పార్టీ ఫిరాయిస్తున్నావా?"

"ప్రజాస్వామ్యం ముఖ్యం కానీ పార్టీ ముఖ్యమా మామా" అంటూ రౌడీ అల్లుడు 'వీర తెగులు ప్రజాస్వామ్య పార్టీ'లో చేరిపోయాడు.

ఐదు సంవత్సరాలు పరిపాలకుడుగా బఫూన్ వేషాలు వేసి బాగా రక్తి కట్టించాడని ఓ సర్కస్ కంపెనీ తమలో చేరి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించమని వినాయక రావును అభ్యర్థించింది.

## అమితాబ్ పునరాగమనం!



అమితాబ్ పునరాగమనం వార్త చాలా కాలంగా వినిపిస్తోంది. ఏ నిర్మాతకి ఆ చాన్స్ దొరుకుతుందో ఏమోగాని, 'అమితాబ్ బచ్చన్ కార్పొరేషన్ లిమిటెడ్' మాత్రం దర్శకుడు బి.ఆర్.చోప్రా దర్శకత్వంలో చిత్రం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అంటే అమితాబ్ తనే నటిస్తూ చిత్రం నిర్మిస్తాడన్న మాట. కథ కూడా ఫైనలైజ్ అయిందంటున్నారు. నాయికగా మనీషా కొయిరాలాని తీసుకోవాలని అమితాబ్ అనుకుంటున్నాట్ట. ఇదే నిజమైతే మనీషా కెరీర్ మరోసారి పెద్ద మలుపు తిరిగినట్టే!

-మౌర్య.

కె.వి. సుబ్బారావు
ఆంధ్రా లయోలా కాలేజ్,
విజయవాడ - 520 008.

★